ప్రచురణకారానిది

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము
క్రిమినల్ అప్పీలు అధికార పరిధి
క్రిమినల్ అప్పీలు నెంబరు.1750/2023

బోయిని మహిపాల్ మరియు ఇంకొకరు ..... అప్పీలుదారు(లు)

వర్సెస్
తెలంగాణ రాష్ట్రము ..... ప్రతివాదు(లు)

## తీర్పు

**అరవింద్ కుమార్, న్యాయమూర్తి**

**1.** ఈ అప్పీలులో పరిశీలనకు మా ముందున్న సంక్షిప్త విషయం:

"పిటిషనర్ల (నిందితులు 3 మరియు 4)ను దోషులుగా నిర్ధారణ చేస్తూ వెలువరించిన తీర్పు మరియు ఉత్తర్వును కొట్టి వేయదగినదాలేక సమర్ధించదగినదా."

2. అధికార పరిధి గల కోర్టు ముందు ప్రాసిక్యూషన్ కథనంలోని అనవసర అంశాల తొలగింపు తర్వాత వాస్తవాలు ఈ క్రింది ప్రభావాన్ని చూపుతాయి:

13.04.2012 తేదీ ఉదయం 8 గంటల 10 నిమిషాలకు కోహీర్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు నమోదైంది. అందులో పేర్కొన్న వివరాలు ప్రకారం, 08-04-2012 తేదీ రాత్రి 9 గంటలకు ఏ-1 నుండి ఏ-6 లు తమ ఇంటికి వచ్చి శ్రీమతి అంజమ్మ (మృతురాలు)ను చేతులతో కొడుతూ ఆమె పై దాడి చేసి ఆమెను కడుపులో బలంగా ఎ-1 తన్నడంతో , దాంతో ఆమె కింద పడిపోయింది. ఆమెకు జహీరాబాదులోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే అది ఫలించక పోగా తగిలిన గాయాల వల్ల ఆమె 12-04-2012 తేదీన రాత్రి 9 గంటలకు మృతి చెందిందని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు.

3. భారతీయ శిక్షాస్మృతి (ఐపి సి ) సెక్షన్లు 302 , 303 , 504తో చదువబడు సెక్షన్ 34 కింద శిక్షార్హమైన నేరాలకు గాను నమోదైన క్రైమ్ నంబరు.27/2012లో పేర్కొన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది మరియు దర్యాప్తు పూర్తయిన తర్వాత భారతీయ శిక్షాస్మృతి (ఐపిదసి) సెక్షన్ 302తో చదువబడు సెక్షన్ 34 కింద శిక్షార్హమైన నేరానికి గాను నిందితులపై నేరారోపణ పత్రం (చార్జ్ షీట్) దాఖలు చేయబడింది. విచారణ తర్వాత వివేకవంతులైన సెషన్స్ జడ్జి 15-11-2012 తేదీన తీర్పు వెలువరిస్తూ ఎ-1 నుండి ఎ-4 మరియు ఎ-6లను భారతీయ శిక్షాస్మృతి (ఐపిదసి)సెక్షన్ 323తో చదువబడు సెక్షన్ 34 కింద శిక్షార్హమైన నేరానికి దోషులుగా నిర్ధారిస్తూ ,భారతీయ శిక్షాస్మృతి (ఐపి ీసీ) సెక్షన్ 302తో చదువబడు సెక్షన్ 34 కింద శిక్షార్హమైన నేరానికి వారిని నిర్ధోషులుగా ప్రకటిస్తూ వారికి ఆరు నెలల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు నెలలు సాధారణ జైలు శిక్ష విధించాల్సి ఉంటుంది.

4. ఈ తీర్పుతో బాధితులైన ప్రస్తుత అప్పీలుదారులు క్రిమినల్ అప్పీలు నంబరు.1168/2012 దాఖలు చేశారు. 11-01-2023 తేదీన అప్పీళ్లు కొట్టివేస్తూ హైకోర్టు ఉమ్మడి తీర్పును వెలువరించింది. 3 మరియు 4వ నిందితులు ఈ అప్పీలు దాఖలు చేశారు. అప్పీలుదారుల తరపున విద్యావంతులైన న్యాయవాదులు శ్రీ (ఎం.ఎస్) నేహా సింగ్ , శ్రీ ( ఎం.ఎస్) ప్రీతి కుమారి మరియు శ్రీ బి.లక్ష్మణ్ వాదనలను మరియు ప్రతివాది తరపున విద్యావంతులైన న్యాయవాదులు శ్రీ శ్రీహర్ష పీచార , శ్రీ రాజీవ్ కుమార్ చౌదరి, శ్రీ (ఎం.ఎస్) పల్లవి మరియు మిస్టర్ డి.ఎస్. భాను వాదనలను విన్నాము.

5. అప్పీలుదారుల తరపు విద్యావంతులైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ పి.డబ్ల్యు-5 మృతురాలి దూరపు బంధువు అన్న వాస్తవాన్ని అంచనా వేయడంలో దిగువ కోర్టులు విఫలమయ్యాయని, మరియు ఆయన తన వాంగ్మూలంలో అప్పీలుదారుల పైన ఎటువంటి ఓవర్ట్ యాక్ట్ ను (నేరం చేయాలన్న ఉద్దేశం మాత్రమే కలిగి ఉండటం కాకుండా ఆ ఉద్దేశాన్ని అనుసరించి తదుపరిగా ఏదేని కార్యాన్ని పూర్తి చేయడం) ఆపాదించలేమని మరియు కేవలం 1వ నిందితుడు మాత్రమే మృతురాలిని తన్నినట్టుగా అంగీకరించాడని నివేదించారు. మృతురాలి కుటుంబ సభ్యులు మరియు నిందితులు ఒక గుంపుగా ఏర్పడినట్టుగా పి.డబ్ల్యు-5 అంగీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె కోర్టు దృష్టికి తీసుకువస్తూ , సంఘటనా స్థలిలో అప్పీలుదారులు ఉన్నంత మాత్రాన సమిష్టి ఉద్దేశం గాని లేదా వారు నేరంలో పాల్గొన్నట్టుగా భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 34

ప్రకారం పరోక్ష బాధ్యత వహించే ఉద్దేశాన్ని లేదా వారి భాగస్వామ్యాన్ని నిరూపించలేదని విన్నవించారు. ఆమె ఇంకా వాదిస్తూ భారతీయ శిక్షాస్మృతి (ఐపిరసి) సెక్షన్ 34లోని అంశాలు ఎలా సరిపడ్డాయోనన్న దానిపై సెషన్స్ జడ్జి ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించలేదని మరియు అస్పష్టమైన వాంగ్మూలాల ఆధారంగాను మరియు సమర్థక సాక్ష్యం లేనప్పటికీ అప్పీలుదారులను దోషులుగా నిర్ధారించారు, అది నిలువ జాలదని వెల్లడించారు. అంతే కాదు మృతురాలి బంధువు లెవరైనా గాయపడినట్టు నిరూపించడానికి ప్రాసిక్యూషన్ ఎటువంటి ధృవీకరణ పత్రాన్ని కూడా సమర్పించ లేదని ఆమె వాదించారు.

6. ఆమె సవిస్తరమైన వాదనలను వినిపిస్తూ దిగువ కోర్టులు ఆధారంగా చేసుకున్న మరణానంతర పరీక్ష నివేదిక (పోస్ట్ మార్టమ్ రిపోర్ట్) ప్రస్తుత అప్పీలుదారుల పైన దోషారోపణ చేయడాన్ని నిర్ధారించలేదని పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ సాక్ష్యుల వాంగ్మూలాలలో వైరుధ్యాలు , ముఖ్యంగా పి.డబ్ల్యు–1 నుండి పి.డబ్ల్యు–4 వరకు గమనించలేదని , ఈ ఆధారం ద్వారా కూడా దోష నిర్ధారణను కొట్టివేయడానికి విశ్వసనీయత కలిగి ఉందంటూ ఆమె వాదించారు. అందువల్ల,అప్పీలును అనుమతించాల్సిందిగా ఆమె అభ్యర్థించారు.

7. ఇందుకు విరుద్ధంగా ప్రతివాదుల తరపు విద్యావంతులైన న్యాయ వాదులు శ్రీ శ్రీహర్ష పీచరా , శ్రీ రాజీవ్ కుమార్ చౌదరి , శ్రీ (ఎం.ఎస్) పల్లవి మరియు మిస్టర్ డి.ఎస్. భాను దిగువ కోర్టుల ఉత్తర్వులను సమర్థిస్తూ అప్పీలు కొట్టివేయాల్సిందిగా అభ్యర్థించారు.

<u>పైన రూపొందించిన అంశాల పైన నిర్ణయాలు మరియు ముగింపు:–</u>

**8.** ప్రారంభంలో గమనించవలసిన అంశం ఏమంటే వివేకవంతులైన సెషన్స్ జడ్జి, ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాన్ని సరియైనదిగా అంచనా వేస్తూ ఈ క్రింది విధంగా అభిప్రాయపడ్డారు:

"17. పైన పేర్కొనబడిన సాక్ష్యం నుండి , సంఘటనలో xxx, పి.డబ్ల్యు–5 యొక్క వాంగ్మూలం ఎ–1 మృతురాలిని తన కాలితో తన్నాడని మరియు మిగిలిన నిందితులు పి.డబ్ల్యు–2 కుటుంబ సభ్యులను కొట్టారని తెలియజేస్తోంది. కానీ పి.డబ్ల్యు–2 కుటుంబ సభ్యులు మరియు నిందితులు గుంపుగా ఏర్పడినందున ,నిందితుల నిర్దిష్ట ఓవర్ట్ యాక్ట్స్ లను అతను స్పష్టంగా గుర్తించ

లేకపోయాడన్న అతని సాక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకోవచ్చు ,ఇతర నిందితులు మృతురాలిని కొట్టలేదని నిర్ధారించడం కోసం కాదు,కానీ xxx పరిస్థితుల కోసం.

(ప్రాముఖ్య వివరణ చేర్చబడినది)

9. ప్రస్తుత అప్పీలుదారులు (ఎ-3 మరియు ఎ-4) మృతురాలిపై దాడి చేసినట్టు నిరూపించడానికి లేదా నిర్ధారించడానికి ఖచ్చితమైన మరియు సానుకూల సాక్ష్యం అందుబాటులో లేదని పైన పేర్కొనబడిన నిర్ణయాన్ని బట్టి స్పష్టమవుతోంది. మరోవైపు , మృతురాలి బంధువులను ప్రస్తుత అప్పీలు దారులు కొట్టారని లేదా ఆమెపై దాడి చేశారన్న అంశాన్ని ప్రభావితం చేయడానికి ప్రాసిక్యూషన్ ప్రయత్నించింది. ఆ విధంగానైతే గనక , మృతురాలి బంధువులను , అనగా పి.డబ్ల్యు-2 నుండి పి.డబ్ల్యు-5 వరకు , మృతురాలితో పాటు ఆసుపత్రికి వెళ్లిన వారు ఉద్దేశపూర్వకంగా లేదా ఆరోపిత గాయాలకు ఒకవేళ ఏదైనా చికిత్స పొందాలి. అయితే , దీనికి సంబంధించి ఎలాంటి సాక్ష్యం లభించలేదు. అదే లేనట్లయితే, అప్పీలుదారుల ఊహాధారిత దోష నిర్ధారణ నిలువ జాలదు.

10. ఈ సాక్షుల (పి.డబ్ల్యు-2 నుండి పి.డబ్ల్యు-5 వరకు) స్థిరమైన వాదన ఏమంటే 1వ నిందితుడు మృతురాలి కడుపు మీద తన్నాడు. ఇక్కడ అప్పీలు దారుల ఓవర్ట్ యాక్ట్ ల గురించి వారు ఎక్కడా గుసగుస లాడలేదు. వాస్తవానికి, అప్పిలేట్ కోర్టు సాక్ష్యాధారాలను తిరిగి అంచనా వేసేటప్పుడు ఈ క్రింది విధంగా గమనించింది:

"20. విద్యావంతులైన న్యాయవాది XXX సంఘటిత ప్రదేశంఅయినప్పటికీ ,పి.డబ్ల్యు-2 మరియు 5ల క్రాస్ ఎగ్జామినేషన్ ను గనుక జాగ్రత్తగా పరిశీలించినట్లయితే , ఎ-1 మాత్రమే తన కాళ్లతో మృతురాలిని తన్నాడని , ఇతరులు కాదని స్పష్టమవుతోంది. ఇతర సాక్షుల ఎవరూ కూడా ఇతర నిందితులకు ఎలాంటి ఓవర్ట్ యాక్ట్ లను ఆపాదించ లేదు ,నిందితులందరూమృతురాలిని కొట్టారన్న నిస్సారమైన వివరణ తప్ప. పి.డబ్ల్యులు 1 నుండి 4 XXX నిందితులను కొట్టడము. చిన్న పేగు చివరి భాగం చిట్లడం నిందితులు చేసిన గాయాల వల్ల మాత్రమేనని నిరూపించడానికి ఎటువంటి ఖచ్చితమైన మరియు విశ్వసించ దగ్గ సాక్ష్యం లేనప్పుడు మృతురాలి మరణానికి గల కారణాన్ని నిందితుల పైన ఆపాదించలేము.

(ప్రాముఖ్య వివరణ చేర్చబడినది)

11. ఆ ప్రకారంగా సహేతుకమైన సందేహాలకు అతీతంగా నేరాన్ని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైంది. మేము అలా చెప్పడానికి గల మామూలు కారణం రెండు సంఘటనలను ప్రాసిక్యూషన్ ప్రవేశ పెట్టిన సాక్ష్యం స్పష్టంగా నిరూపించలేకపోయిందని దిగువ కోర్టులు నిర్ధారించాయి, అవి :

(1) ప్రస్తుత అప్పీలుదారులు మృతురాలి పైన దాడి చేయడం;
(2) పి.డబ్ల్యులు 2 నుండి 5 వరకు గాయాలైనట్లు ఆరోపణలు ఎలాంటి రుజువులు లేని నిస్సారమైన వాంగ్మూలంగా మిగిలి పోయాయి.

12. ఘటనలో అప్పీలుదారులు – నిందితులు పోల్గొన్నట్టుగా నేరారోపణ అంశాలు లేదా బలమైన సమర్థమైన సాక్ష్యం లోపాల కారణంగా భారతీయ శిక్షా స్మృతి (ఐపిటసి) సెక్షన్ 323 చదువబడు సెక్షన్ 34 కింద అప్పీలుదారుల దోష నిర్ధారణ నిలువదు.

13. పైన తెలిపిన కారణాల దృష్ట్యా ,అప్పీలుదారులపై శిక్షను విధిస్తూ దిగువ కోర్టులు వెలువరించిన తీర్పు మరియు ఉత్తర్వును కొట్టివేస్తూ అప్పీలుదారులను నిర్ధోషులుగా ప్రకటిస్తూ మేము అప్పీలును అనుమతిస్తున్నాము. మారేఇతర కేసుల్లోనూ అవసరం లేకపోతే అప్పీలుదారులను తక్షణమే విడుదల చేయవలసిందిగా ఆదేశించడమైనది. వారి వారి జామీను పత్రాలు (బెయిల్ బాండ్స్) విడుదల చేయబడతాయి. అమలులో ఉన్న పూచీకత్తులు (ష్యూరిటీ బాండ్లు) ఏవైనా ఉంటే , అవి విడుదల చేయబడతాయి.

న్యాయమూర్తి
(ఎస్.రవీంద్ర భట్)

న్యాయమూర్తి
(అరవింద్ కుమార్)

న్యూఢిల్లీ
జూలై 19, 2023.